గంగాధర: ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు: ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత వీర్ల వెంకటేశ్వరరావు, రామడుగు మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత

వీణవంక: ఓటు వినియోగించుకున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్-శ్వేత దంపతులు

కలెక్టరేట్: ఓటుహక్కు వినియోగించుకునేందుకు క్యూలో నిల్చున్న ఆర్వో, కలెక్టర్ పమేలా సత్పతి

హుజూరాబాద్ టౌన్: మండల కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకున్న దివ్యాంగులు

తిమ్మాపూర్: కేంద్రం వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

శంకరపట్నం: కేశవపట్నం పోలింగ్ కేంద్రంలో క్యూలో నిలబడ్డ గ్రాడ్యుయేట్ ఓటర్లు

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఉదయం మందకొడిగా సాగి.. • మధ్యాహ్నం వరకు పుంజుకున్న ఓటింగ్ శాతం
- అక్కడక్కడా బారులు తీరిన పట్టభద్రుల ఓటర్లు • చిగురుమామిడిలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య వాగ్వాదం
- బీజేపీ నేతలపై చిందులేసిన పోలీస్ అధికారి • ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

కరీంనగర్: మహిళా కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసేందుకు ఎండలోనే నిల్చున్న ఓటర్లు

కరీంనగర్ జిల్లాలో పట్ట భద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీకి 53.05శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 69.25శాతం ఓటింగ్ నమోదైంది. అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోలేదు. ఉదయం 8గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ.. ఓటర్లు పెద్దగా కేంద్రాలకు రాలేదు. 10గంటల వరకు కేవలం పట్టభద్రుల స్థానంలో 6.37శాతం, ఉపాధ్యాయ స్థానంలో 35శాతం ఓటర్లు మాత్రమే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 12గంటల వరకు కాస్త పుంజుకుని 18.9శాతం పట్టభద్రులు, 35శాతం ఉపాధ్యాయ స్థానానికి పోలింగ్ శాతం పెరిగింది. ఆ తర్వాత మండలాల వారీగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం 2 గంటల వరకు 34.61శాతం పట్టభద్రులు, 58.35శాతం ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక గడువు ముగిసేసరికి సాయంత్రం 4 గంటల వరకు 53.05శాతం పట్టభద్రులు, 69.25శాతం ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

- కరీంనగర్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ)

కరీంనగర్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని పలు కేంద్రాల్లో రాత్రి 7 గంటల వరకు పోలింగ్ జరిగింది. సాయంత్రం 4 గంటలలోపు కేంద్రాల్లో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు రాత్రి 7 గంటల వరకు అవకాశం కల్పించారు. ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓటింగ్ సరళిని అడిగితెలుసుకున్నారు. సీపీ అభిషేక్ మొహంతి నగరంలోని పలు పోలింగ్‌స్టేషన్లలో పరిస్థితిని పర్యవేక్షించారు. కేంద్రాల నుంచి పోలీస్ పహారా మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలోకి బ్యాలెట్ బాక్స్‌లు తెప్పించారు.

చిగురుమామిడిలో స్వల్ప ఉద్రిక్తత

చిగురుమామిడి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రానికి సమీపంలో కాంగ్రెస్ అభ్యర్థి తరపున డబ్బులు పంపిణీ చేస్తున్నారని బీజేపీ నేతలు వాదనకు దిగారు. స్థానిక నాయకుడు ఒకరి వాహనంలో వాహనాలకు సంబంధించిన మూడు నంబర్ ప్లేట్లను బీజేపీ నాయకులు పట్టుకున్నారు. ఇదే వాహనానికి వేర్వేరు నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకుని డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు బీజేపీ నేతలు కాంగ్రెస్ నాయకులతో వాదనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకున్నది. వాహనాన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయిన పల్లి ప్రవీణ్‌కుమార్‌కు తిమ్మాపూర్ సీఐ స్వామికి మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ఓటర్లు, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కరీంనగర్ కశ్మీర్‌గడ్డలోని మహిళా కళాశాల పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఎండలోనే నిలబడి ఓట్లు వేయాల్సి వచ్చింది. ఇక్కడ తాగేందుకు మంచినీటి సదుపాయం కూడా ఏర్పాటు చేయలేదని ఓటర్లు వాపోయారు. వైద్య సిబ్బంది కూడా ఎండలోనే విధులు నిర్వహించాల్సి వచ్చింది.

ఓటేసిన ప్రముఖులు

కరీంనగర్‌లోని వాణినికేతన్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ముకరంపురలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆర్వో, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, వివిధ పోలింగ్ స్టేషన్లలో టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి, బోయినపల్లి మండల కేంద్రంలో స్వతంత్ర అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వీర్ల వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

వచ్చే నెల 3న కౌంటింగ్..

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి గురువారం జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు వచ్చే నెల 3న చేపట్టనున్నారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడానికి ఇప్పటికే అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్వో, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.

పోలింగ్ ప్రశాంతం

కార్పొరేషన్, ఫిబ్రవరి 27: కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం పూట మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం వరకు భారీగా పెరిగింది. మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్థానిక వాణినికేతన్ ఉన్నత పాఠశాలలో, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి మంకమ్మతోటలోని దన్గర్‌వాడీ ఉన్నత స్కూల్‌లో, స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు స్థానిక సెయింట్ జాన్సన్ ఉన్నత పాఠశాలలో, స్వతంత్ర అభ్యర్థి రవీందర్‌సింగ్ ప్రభుత్వ సైన్సింగ్ వింగ్ జూనియర్ కళాశాలలో ఓటేశారు.

గంగాధరలో..

గంగాధర, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుట్ స్థానానికి 2,936 మందికి గానూ 1,954మంది ఓటేయగా 66.55పోలింగ్ శాతం నమోదైంది. అలాగే టీచర్ స్థానానికి 110మందికి గానూ 94మంది ఓటేయగా పోలింగ్ 85.45శాతం నమోదైంది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, స్వతంత్ర అభర్థి బండారి రాజ్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం నాగర్లే పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఓటేసిన వీర్ల దంపతులు

రామడుగు, ఫిబ్రవరి27: జిల్లా కేంద్రంలోని ముకరంపుర పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే రామడుగు మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత హౌసింగ్‌బోర్డు కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్‌లో ఓటేశారు.

శంకరపట్నంలో..

శంకరపట్నం, ఫిబ్రవరి27: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 71శాతం పట్టభద్రుల, 96శాతం టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ నమోదైంది. 346 పోలింగ్ బూత్‌లో 1,008మంది గ్రాడ్యుట్ ఓటర్లకు గానూ 710మంది, 347పోలింగ్ బూత్‌లో 1,001 మంది గ్యాడ్యుయేట్‌కు గానూ 713 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 51మంది టీచర్ ఓటర్లకు గానూ 49మంది ఓటు వేశారు. కాగా, ఓటింగ్ సరళి నెమ్మదిగా జరగడంతో క్యూలో నిలుచున్న గ్రాడ్యుయేట్ ఓటర్లు అసహనానికి గురయ్యారు.

చొప్పదండిలో..

చొప్పదండి, ఫిబ్రవరి27: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రాడ్యుయేట్ స్థానానికి 3,092మందికి గానూ 2,102మంది ఓటేయగా పోలింగ్ 67.98 శాతం నమోదైంది. అలాగే టీచర్ స్థానానికి 114మందికి గానూ 110మంది ఓటుహక్కు వినియోగించుకోగా 98శాతం పోలింగ్ జరిగింది. కేంద్రాన్ని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ రవీందర్, ఎస్ఐ అనూష కేంద్రాలను పర్యవేక్షించారు.

గన్నేరువరంలో..

గన్నేరువరం, ఫిబ్రవరి27: మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ స్థానానికి 842మందికి గానూ 572మంది ఓటేయగా పోలింగ్ 67.9 శాతం నమోదైంది. అలాగే టీచర్ స్థానానికి పది మందికి గానూ అందరూ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

చిగురుమామిడిలో..

చిగురుమామిడి, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల స్థానానికి 2,230మందికి గానూ 1,483మంది ఓటేయగా పోలింగ్ 66.50 శాతం నమోదైంది. అలాగే టీచర్ స్థానానికి 51మందికి గానూ 49మంది ఓటేయగా పోలింగ్ 96శాతం నమోదైంది. కాగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండల కేంద్రంలో ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తిమ్మాపూర్ సీఐ స్వామి, ఎస్ఐ రాజేశ్ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు.

తిమ్మాపూర్‌లో..

తిమ్మాపూర్, ఫిబ్రవరి 27: ఎల్ఎండీ కాలనీలో గల జడ్పీ హైస్కూల్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 2,866మందికి 1,970 మంది ఓటేయగా పోలింగ్ 68.78శాతం నమోదైంది. టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 87 మంది గానూ 81మంది ఓటేయగా 93.10 శాతం పోలింగ్ నమోదైంది. ఓటింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ బుద్ధ ప్రకాశ్, సీపీ అభిషేక్ మొహంతి పర్యవేక్షించారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ స్వామి, ఎస్ఐ వివేక్ చర్యలు తీసుకున్నారు.

మానకొండూర్‌లో..

మానకొండూర్, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల స్థానానికి 3,548మందికి గానూ 2,344మంది ఓటేయగా పోలింగ్ 66.06 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే టీచర్ స్థానానికి 48 మందికి గానూ 45మంది ఓటు హక్కు వినియోగించుకోగా, పోలింగ్ 93.7 శాతం పోలింగ్ నమోదైంది. కేవలం నాలుగు పోలింగ్ బూత్‌లు మాత్రమే ఏర్పాటు చేయగా, అధికారుల తీరుపై ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభమ్‌ప్రకాశ్ పరిశీలించగా, సీఐలు లక్ష్మీనారాయణ, సంతోష్‌కుమార్ పర్యవేక్షించారు.

వీణవంకలో..

వీణవంక, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ స్థానానికి 41మందికి గానూ 39 మంది ఓటేయగా 95శాతం పోలింగ్ నమోదైంది. అలాగే గ్రాడ్యుయేట్ స్థానానికి 2,188 మందికి గానూ 1,430మంది ఓటుహక్కు వినియోగించుకోగా, 65.35శాతం ఓటింగ్ నమోదైంది. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్-శ్వేత దంపతులు వీణవంకలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

హుజూరాబాద్ పట్టణంలో..

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి27: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల స్థానానికి 4,795మందికి గానూ 3,312మంది ఓటుహక్కును వినియోగించుకోగా 69.07శాతం పోలింగ్ నమోదైంది. టీచర్ స్థానానికి 278మందికి గానూ 263 మంది ఓటేయగా 94.60శాతం పోలింగ్ నమోదైంది. హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ భద్రతా చర్యలను తనిఖీ చేశారు. తహసీల్దార్ కనకయ్య పోలింగ్ సరళిని పరిశీలించారు. రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ వీ లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ నేత ఇంద్రనీల్, నాయకులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

సైదాపూర్‌లో..

సైదాపూర్, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. టీచర్ స్థానానికి 54మందికి గానూ 52మంది ఓటేయగా 96శాతం పోలింగ్ నమోదైంది. గ్రాడ్యుయేట్ స్థానానికి 1,981మందికి గానూ 1,147 మంది ఓటేయడంతో 57శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు.

కరీంనగర్ రూరల్‌లో..

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 27: పట్టణంలోని సుభాష్‌నగర్ ఉన్నత పాఠశాల, సుభాష్‌నగర్ గర్ల్స్ ఎస్సీ హాస్టల్‌లో పోలింగ్ కేంద్రాలు నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 263మందికి గానూ 230మంది ఓటేయగా, పోలింగ్ 93.5శాతం నమోదైంది. అలాగే గ్రాడ్యుయేట్ స్థానాలకు 4,126మంది గానూ 2,550మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోగా పోలింగ్ 61.80 శాతం నమోదైంది. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.

చొప్పదండి: ఓటుహక్కు వినియోగించుకుంటున్న పట్టభద్రులు

హుజూరాబాద్ టౌన్: పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు

తిమ్మాపూర్: ఎల్ఎండీ కేంద్రం వద్ద ఓటేసేందుకు బారులు తీరిన మహిళా గ్రాడ్యుయేట్లు

కరీంనగర్: పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఓటర్లు

కరీంనగర్: కార్ఖానగడ్డ పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు

ఓటేసిన తర్వాత సిరాచుక్క చూపిస్తున్న మహిళలు

ఓటుహక్కు వినియోగించుకున్న పోలీసు అధికారులు

మంకమ్మతోటలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న పట్టభద్రుల ఓటర్లు

పోలింగ్ సామగ్రితో అంబేద్కర్ ఇండోర్ స్టేడియానికి వెళ్తున్న అధికారులు

ముకరంపుర ఉర్దూ మీడియం పాఠశాలలో ఓటేసేందుకు ఎండలో క్యూలైన్‌లో వేచిచూస్తున్న ఓటర్లు

మంకమ్మతోటలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ..

మానకొండూర్: ఓటు వేయడానికి బారులు తీరిన పట్టభద్రులు

కరీంనగర్: మంకమ్మతోటలో ఓటేసిన పారమిత విద్యాసంస్థల అధినేత ప్రసాదరావు దంపతులు

గంగాధర: మండల కేంద్రంలో ఓటు వేయడానికి చిన్నారులతో వచ్చిన మహిళలు

పాలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి.. మృత్యుఒడికి..

- పాముకాటుతో రైతు మృతి
- బీరం రాజయ్యపల్లిలో విషాదం

మల్లారెడ్డి(ఫైల్)

చొప్పదండి, ఫిబ్రవరి 27: పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిన ఆ రైతు పాముకాటు గురై మృతిచెందాడు. ఈ విషాదకర ఘటన గురువారం మండలంలోని రాగంపేట అనుబంధ గ్రామమైన బీరం రాజయ్యపల్లిలో గురువారం చోటుచేసుకున్నది. ఎస్ఐ అనూష తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రం మల్లారెడ్డి(44)కి రాగంపేట శివారులో నాలుగెకరాల పొలం ఉన్నది. రోజువారీ మాదిరిగా మల్లారెడ్డి గురువారం తన వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టేందుకు గట్ల మీద నుంచి వెళ్తుండగా పాముకాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చొప్పదండి ప్రభుత్వ దవాఖానకు తరలించి యాంటీ ఇంజక్షన్ వేయించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలిస్తుండగా మార్గం మధ్యలో నగునూరుకు చేరుకోగానే మృతి చెందాడు. మల్లారెడ్డి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అనూష తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వీణవంక, ఫిబ్రవరి 27: ఎలుబాక గ్రామానికి చెందిన నల్లగోని వీరయ్య ప్రయాగ్‌రాజ్ వెళ్లి తిరిగివస్తుండగా గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మల్యాల రాములుగౌడ్, జిల్లా అధ్యక్షుడు నల్ల గొండ తిరుపతిగౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇక్కడ చల్లూరు మాజీ సర్పంచ్ జక్కు నారాయణ, నాయకులు దూలం సోమయ్యగౌడ్, నల్లగోని రాజారాం, నల్లగోని శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి27: బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని భారతీయ బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రీరాంభట్ల దీపక్‌బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ, బ్రాహ్మణ పరిషత్‌ను కార్పొరేషన్‌గా మార్చాలన్నారు. పేద బ్రాహ్మణ విద్యార్థుల ఉపకార వేతనాలకు నిధులు విడుదల చేయాలని, దూపదీప నైవేద్య పథకంలో అన్ని దేవాలయాలను చేర్చాలని డిమాండ్ చేశారు. పూజారులపై దాడులను అరికట్టాలని కోరారు. దేవాలయాల అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.

పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఆర్వో

పోలింగ్ వివరాలు తెలుసుకుంటున్న ఆర్వో పమేలా సత్పతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 27: కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గురువారం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. డాక్టర్స్ స్ట్రీట్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గల పట్టభద్రుల పోలింగ్ స్టేషన్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్‌ను పరిశీలించారు. పోలింగ్ సరళిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఏమైనా సమస్యలు ఎదురైనా ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం అందించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 4గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు వేసేందుకు అనుమతించనున్నట్లు తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకున్న ఆర్వో

నగరంలోని ముకరంపురలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లో ఆర్వో, కలెక్టర్ పమేలా సత్పతి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలో భారీ సంఖ్యలో ఓటర్లు ఉండడంతో క్యూలోనే వెళ్లారు. ఇదే పాఠశాలలోని మరో పోలింగ్ కేంద్రంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ కూడా గ్రాడ్యుయేట్ ఓటుహక్కు వినియోగించుకున్నారు.

పూర్వ విద్యార్థుల సాయం

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పూర్వ విద్యార్థులు

చిగురుమామిడి, ఫిబ్రవరి 27: రేకొండ గ్రామానికి నాగిళ్ల సదానందం తల్లి చిలకమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పూర్వ విద్యార్థులు (1992-93లో ఎస్సెస్సీ బ్యాచ్) పరామర్శించారు. వారి వంతుగా సదానందంకు కొంత నగదు సాయం చేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు పరశురాములు, సాగర్, తిరుపతి, ఎల్లయ్య, కొమురయ్య, లక్ష్మీపతి, సమ్మయ్య, సది ఉన్నారు.

డీపీవోను కలిసిన ఎంపీడీవో



డీపీవో జగదీశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీడీవో రాము

గంగాధర, ఫిబ్రవరి 27: కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ అధికారి జగదీశ్వర్‌ను ఎంపీడీవో దమ్మని రాము, మండల పంచాయతీ కార్యదర్శులు గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీపీవోకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీని ఆవిష్కరించారు. ఇక్కడ కార్యదర్శులు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌరి రమేశ్, సింగిరపు శిరీష్, జిల్లెల్ల లచ్చయ్య, బాల్మూరి శ్రవణ్‌కుమార్, పొన్నాల మల్లయ్య, తదితరులు ఉన్నారు.

అదుపు తప్పి లారీ బోల్తా

అదుపు తప్పి బోల్తాపడ్డ లారీ

శంకరపట్నం, ఫిబ్రవరి 27: మండలంలోని తాడికల్ వద్ద ఓ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూరాబాద్ వైపు నుంచి కరీంనగర్ వెళ్తున్న ఓ ఉసుక లారీ తాడికల్ శివారులోకి రాగానే రోడ్డు పక్కగా ఉన్న మొరంలో దిగబడి ఒక వైపు ఒరిగిపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ స్వల్పగాయాలతో బయటపడ్డారు.

ఓటు ప్రజాస్వామిక హక్కు

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 27: ఓటు హక్కు ప్రజాస్వామిక హక్కు అని సీపీఎం నగర కార్యదర్శి గుడికుందుల సత్యం పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సైన్స్‌వింగ్ జూనియర్ కళాశాలోని పోలింగ్ కేంద్రలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్లక్ష్యం చేయద్దన్నారు.

విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 27: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ తెలంగాణ లేబర్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నగరంలోని ప్రెస్ భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవానికి జాతీయ నాయకులు హాజరవుతారన్నారు. కార్మికుల సమస్యలపై చర్చించి, యూనియన్ భవిష్యత్ పోరాట ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు.

కులాంతర వివాహాలకు

ప్రత్యేక చట్టం చేయాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి27: కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి కరీంనగర్ కార్యదర్శి తిప్పారపు సురేష్ డిమాండ్ చేశారు. నగరంలోని కేపీఎస్ కార్యాలయంలో గురువారం కులాంతర వివాహం చేసుకున్న జంటకు శాలువాతో ఆత్మీయ సమ్మేళనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రాజ్యాంగంలో కులనిర్మూలన ప్రస్తావన ఉన్నా.. పాలకవర్గాలు పట్టించుకోవడం లేదనానరు. కులాంతర వివాహం చేసుక